PAPER-I

(POLICE ADMINISTRATION AND DOCUMENTATION)

SCT PC s (CIVIL)

Module-II

# Topic: 7. LEAVE RULES

**CL, ELFP, ELHP, Additional EL, SURRENDER, ML,**

**PATERNITY & MATERNITY LEAVES, LTC,**

**STUDY LEAVE**

**PSOS.249, 250, 251, 252, 254, 257(2)(3), 258.**

**(Period 1/1)**

**(PV-I A, Pg Nos. 113 to 116 )**

# సెలవు నిబంధనలు ( Leave Rules ):

## ORDER NO. 249

- T.S. ఫండమెంటల్ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల లీప్ రూల్స్ ఉన్నాయి.
- FR 67 లో ప్రభుత్వ ఉద్యోగి సెలవును హక్కుగా భావించరాదని తెలుపబడింది.
- సెలవును తిరస్కరించే, సెలవులో ఉన్న వ్యక్తిని మధ్యలోనే తిరిగి విధులకు హాజరు కావలసిందని కోరే అధికారము వారి పై అధికారులకు ఉంది.

## ఆకస్మిక సెలవు (CAUSAL LEAVE): రూల్స్ 250-1

- అత్యవసర పరిస్థితుల్లో, అతి తక్కువ కాలం తన విధులకు హాజరు కాలేనని దరఖాస్తు చేసుకోవడాన్ని క్యాజువల్ లీవ్ అంటారు.
- ఒకసారి పబ్లిక్ హాలిడేస్ తో కలిపి మొత్తం పది రోజులు మించకుండా మాత్రమే అనుమతించబడును.
- ఆకస్మిక సెలవును సగం దినము అనగా ఉదయం 10:30 నుండి 1:30 వరకు గాని 2 నుండి 5 గంటల వరకు గాని అనుమతించవచ్చు.

## ఐచ్ఛిక సెలవు (Optional Holidays):

- ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి, ఏడాదిలో నిర్ణయించిన దినాలలో మొత్తం 5 రోజులు ఈ సెలవు వాడుకొనవచ్చు.
- ప్రభుత్వ క్యాలెండర్ లో ఈ రోజులు ఆకుపచ్చని రంగుతో గుర్తించబడి ఉంటాయి.

స్పెషల్ క్యాజువల్ లీవు : ఆర్డర్ 251 ఈ లీవు ఈ క్రింది సమయంలో అనుమతించబడును.

| ప్రభుత్వ విధులు | హాజరు |
| --- | --- |
| 1. కోర్టునందు సాక్ష్యము ఇచ్చుట | సర్టిఫికేట్ ననుసరించి |
| 2. కుటుంబనియంత్రణ వేసక్టమి | 6 పని దినములు |
| రెండవ ఆపరేషన్ | 6 పని దినములు |
| 3. ట్యుబెక్టమి | 14 పని దినములు |
| 4. భార్య ట్యుబెక్టమి చేసుకున్నపుడు భర్తకు | 7 దినములు |
| రెండవ ఆపరేషనుకు | 7 దినములు |

**స్పోర్ట్స్ : జాతీయ లేక అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి సంవత్సరంలో 30 రోజులకు మించకూడదు.**



**Additional surrender leave : ఆర్డర్ : 252**

- పోలీస్ విభాగములో ఇన్‌స్పెక్టర్ స్థాయి నుండి దిగువ హోదా గల వారు సెలవు దినములలో కూడా పనిచేసినందులకు గాను ఈ సెలవు ఇస్తారు.
- వారికి ప్రతి జనవరిలో 15 దినములు మరియు జూలైలో 15 దినముల సెలవు వారి అడిషనల్ సరెండర్ లీవు ఖాతాకు క్రెడిట్ చేయబడుతుంది.
- దానిని అన్ని దినములకు పూర్తి జీతముతో నగదుగా మార్చుకొనే సౌకర్యము కలుగజేయబడినది.

ఆర్డర్ 253:- సాధారణ సెలువు మంజురు చేయువారు:-

- D.G.P గారు- DIG/IGP/ Addl.DGP లకు.
- ఐ.జి/ డి.ఐ.జి- SP గారికి.
- SP గారు – నాస్- గేజిట్టేడ్ అధికారులకు
- SDPO గారు తన క్రింద పని చేయు C.I, S.I లకు
- ఇన్స్పెక్టర్ గారు తన క్రింద పని చేయు సిబ్బందికి

# ఆర్డర్ : 254 - ఆర్జిత సెలవు :

- ఈ సెలవు మీద వాడుకొన్న దినములకు పూర్తి జీత భత్యము లభిస్తుంది.
- ఈ సెలవు ఏడాదికి 30 రోజులు ఉద్యోగి ఖాతాకు జమ చేస్తారు.
- అందులో 15 రోజులు సెలవును నగదుగా మార్చుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించింది.
- ప్రతి ఉద్యోగి తమ సర్వీసు మొత్తంలో ఈ ఆర్జిత సెలవును 300 రోజులు మాత్రమే జమ చేయుటకు వీలు కలదు.
- ప్రభుత్వ ఉద్యోగి 300 రోజులు తమ ఖాతాలో నిల్వవుంటే వచ్చే ఏడాది 30 రోజులలో 15 రోజులు మాత్రమే నగదుగా మార్చుకోవచ్చు.
- మిగతా 15 రోజులు ఖాతాకు జమ చేయబడవు.

- గరిష్ట నిల్వను 300 రోజులుగా తమ పుస్తకమందు చూపబడుతుంది.
- ప్రతి ఉద్యోగి తను రిటైర్మెంట్ సమయంలో 300 రోజులుకు పూర్తి నగదు అంతకంటే తక్కువ ఎంత వుంటే ఆ నిల్వ సెలవు దినాలకు సగం జీతం చెల్లించబడుతుంది.

**ఆర్జిత సెలవు ఎవరికి ఎవరు మంజూరు చేయవచ్చు?**

- Gazetted officer - Zonal IG/DGP/CP/SP
- ఇన్ స్పెక్టర్లు మరియు రిజర్వు ఇన్ స్పెక్టర్లకు - Zonal IG/ DIG,
- SIs మరియు HC, PC - SP మంజూరు చేయుదురు.
- సెలవుపై వెళ్ళే సబార్డినేటు పోలీస్ అధికారులందరికి వారి చిరునామాను ఖచ్చితముగా తమ Superior అధికారికి తెలియజేసి వెళ్ళవలెను.
- సెలవు మంజూరు కానిదే పోలీస్ అధికారి ఈ సెలవుపై వెళ్ళకూడదు.

## సగం జీతం సెలవు:

- ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ముగిసిన ప్రతి సంవత్సరానికి 20 రోజుల ఈ సెలవును తమ ఖాతాకు జమచేయడం జరుగుతుంది.
- ఈ సెలవు ఖాతాలో జమచేయటానికి లిమిట్ లేదు
- ఈ సెలవు ఖాతాలో నిల్వవున్నన్ని రోజులు వాడుకోవడానికి అనుమతి ఇవ్వవచ్చు.
- ఈ సెలవు వాడుకున్నపుడు జీత భత్యములు సగం మాత్రమే చెల్లించబడుతుంది.
- ఈ ఆర్జిత సెలవును పూర్తి జీతముగా మార్చుకొనే సౌకర్యము కూడా ఉంది.
- మెడికల్ సర్టిఫికేట్ ఆధారంగా సెలవు మంజురు చేస్తే ఈ సెలవు ఖాతా నుండి రెండింతల సెలవును తగ్గించి సెలవు మొత్తం దినాలకు పూర్తి జీతం ఇస్తారు.

## జీతం లేని సాధారణ సెలవు:

- సగం జీతము సెలవు నిల్వలేనట్లయితే పూర్తి సర్వీసులో ప్రతి ఉద్యోగి మొత్తం 180 రోజుల మేరకు ముందస్తుగా మెడికల్ సర్టిఫికేట్ ఆధారంగా ఈ రకం సెలవును పొందవచ్చును.
- ఈ సెలవును ఉద్యోగి మునుముందు ఆర్జించబోయే సగం జీతం సెలవు నుండి తగ్గించడం జరుగుతుంది.
- ఇలాంటి సెలవు వాడుకున్న వారు
  - ఉద్యోగానికి రాజీనామా గాని, వాలంటరీ రిటైర్మెంట్ గాని పొందినట్లు అయితే
  - ముందుగ చెల్లించిన సగం జీతం సెలవు మొత్తాన్ని అతని నుండి ఎలాంటి మొత్తం వసూలు చేయటం జరుగదు.

## అసాధారణ సెలవు (EOL) :

- పర్మనెంటు మరియు ప్రొబేషన్ డిక్లేర్ అయిన ఉద్యోగులు మొత్తము సర్వీసులో ఈ రకపు సెలవులను ఇతర సెలవులతో కలిపి 5 సం.రముల కంటే ఎక్కువగా వాడుకొనుటకు వీలులేదు.
- ఈ సెలవులో వెళ్ళిన ఉద్యోగికి / సెలవు కాలానికి అతనికి ఎలాంటి జీతభత్యాలు చెల్లించబడవు.



## STUDY LEAVE (విద్యా సెలవు) :

- ఈ సెలవు ప్రభుత్వముచే మాత్రమే మంజూరు చేయబడును.
- ఐదు సంవత్సరముల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి ఈ రకము సెలవు రెండేళ్ళకు మించకుండా మంజూరు చేయబడును.

## స్పెషల్ డిజెబిలిటి లీవు:

- ఎఫ్.ఆర్ రూలు 83, 83-ఎ ననుసరించి ఈ రకం సెలవు ప్రతి పర్మనెంటు మరియు టెంపరరీ ఉద్యోగులకు వర్తిస్తుంది.
- విధినిర్వహణలో వున్న ఉద్యోగికి ఏదైనా ప్రమాదము జరిగిన యెడల అటువంటి వారికి ఈ సెలవు ప్రకారము సెలవు జీతము (లీవు సాలరీ )



- మొదటి 120 రోజులకు పూర్తి జీతము
- మిగిలిన దినములకు సగము జీతము
- ఎలాంటి సెలవును ఖాతా నుండి తగ్గించకుండా చెల్లించబడుతుంది.

- ఉద్యోగి కోరినట్లయితే అతని (ఆర్జిత సెలవు) మిగిలిన మొత్తం దినములకు సగం తగ్గించి పూర్తి జీతం చెల్లించడం జరుగుతుంది.
- ఈ రకము సెలవు సంబంధిత వైద్యాధికారి సిఫార్సు మేరకు MC పొందిన యెడల వారికి 24 నెలలు మించకుండా సెలవు అనుమతించబడుతుంది.
- ఈ డిజెబిలిటి లీవు మొత్తం సర్వీసు కాలంలో ఒక సారి మాత్రమే వర్తిస్తుంది.

## ఇతర దేశాల్లో ఉద్యోగం కోసము సెలవు:

- ప్రభుత్వ ఉద్యోగి ఇతర దేశములలో ఉద్యోగము కోసం ఐదు సంవత్సరములు జీతము లేని సెలవులో వెళ్ళవచ్చును.
- ఈ కాలమును పెన్షనుకు లెక్కలోకి తీసుకొనబడును.
- ఈ కాలానికి ఇంక్రిమెంట్లు జీతము వర్తించవు.



**గైర్హాజరు:** ఉద్యోగి సెలవు లేదా పర్మిషన్ లేకుండా ఏడాది కాలం విధులకు గైర్హాజరు ఐతే అతనిని CCA రూల్స్ 1991 అనుసరించి ఉద్యోగము నుండి తొలగించవచ్చును.

## పెటర్నిటి సెలవు:

- పెళ్ళయిన మగ ఉద్యోగికి 15 రోజులు పెటర్నిటి సెలవు అతని భార్య కాన్పు సమయంలో తోడుగా ఉండుటకు అనుమతించబడింది.
- అయితే ఈ సెలవు ఇద్దరు బ్రతికున్న పిల్లల కాన్పులకు మాత్రమే వర్తిస్తుంది.






## ప్రసూతి సెలవు:

- ఈ సెలవు పెళ్ళయిన మహిళా ఉద్యోగినులకు మాత్రమే వర్తిస్తుంది.
- ఈ సెలవు డాక్టర్ సిఫార్సు చేసిన మెడికల్ సర్టిఫికేట్ మేరకు 180 రోజులు పూర్తి జీతముతో రెండు కాన్పులకు మాత్రమే వర్తిస్తుంది.
- అబార్షన్ మరియు మిస్ క్యారేజిలాంటివి జరిగిన వారికి ఆరు వారములు సెలవు పూర్తి జీతముతో వర్తిస్తుంది.
- ఈ సెలవుతో పాటు ఇతరత్రా సెలవును కలిపి వాడుకొనవచ్చును.

**పిల్లల సంరక్షణ సెలవు:-** పిల్లల సంరక్షణ కొరకు మహిళా ఉద్యోగులకు 90 రోజుల సెలవు మంజూరు చేస్తారు. ఇట్టి సెలవు ప్రతి సారి 15 రోజులకు మించరాదు.


Thank you